క్లుప్తంగా

సీహెచ్‌ఓగా పదోన్నతి

నేలకొండపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడేళ్లుగా పీహెచ్‌ఎన్‌గా విధులు నిర్వహిస్తున్న దుర్గ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో)గా పదోన్నతి పొందారు. ఈమేరకు గురువారం డాక్టర్.ఆర్.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రాంబాబు, పలువురు అభినందించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు.

యూనివర్సిటీ సీటు సాధించిన విద్యార్థిని

ఖమ్మంరూరల్: మండలంలోని కోదాడ క్రాస్‌రోడ్‌లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎం. మనీషా ఎంబీఏ కోర్సులో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో సీటు సాధించినట్టు ప్రిన్సిపాల్ బి.ఝాన్సీరాణి తెలిపారు. ఈ మేరకు గురువారం మనీషాను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, హయ్యర్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ అమీనా అభినందించారు.

మజ్జిగ పంపిణీ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని వర్తక సంఘం వద్ద ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కోల్డ్‌స్టోరేజీ శాఖ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, కోల్డ్ స్టోరేజీ శాఖ అధ్యక్షుడు మలిశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు సోమ నర్సింహారావు, కోల్డ్ స్టోరేజీ శాఖ కార్యదర్శి కొళ్ల శ్రీనివాసరావు, ఈసీ సభ్యులు పాలవరపు కోటేశ్వరరావు, జనరల్ కార్యవర్గ సభ్యులు బొమ్మ మధు, ఎగుమతి శాఖ అధ్యక్షులు నల్లమల ఆనంద్, పెనుగొండ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల దరఖాస్తులకు నేడు గడువు


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా మండలంలోని గ్రామాల్లో పంపిణీ చేయనున్న ఇళ్ల స్థలాలకు సంబంధించి శుక్రవారం చివరి తేదీ అని తహసీల్దార్ పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లేదా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు.

120 గజాలు ఇవ్వాలని వినతి

మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వం పంపిణీ చేసే ఇళ్ల స్థలాలు 75 గజాలు కాకుండా 120 గజాలు ఇవ్వాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల తహసీల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి శ్రీను, ముత్తయ్య, కొమ్ము వెంకన్న, రాఘవులు, బాబు, ఉప్పయ్య, సురేష్, ఎల్లయ్య, ఉపేందర్, చీమ భిక్షం, బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

ఖమ్మంమయూరిసెంటర్: బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సహాయ కార్మిక అధికారులు సీహెచ్.వెంగమ్మ, పీవీకే శాస్త్రిలు ప్రారంభించారు. లక్ష్మయ్య, శ్రీనివాసరావు, పావురాల నాగేశ్వరరావు, నగేష్, ఎర్ర మల్లికార్జున్, రమణ, కృష్ణ, పాపాచారి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కస్టడీ
వినోద	నేను స్టూడెంట్ సార్
సాయిరాం	అహింస
ఆదిత్య	బిచ్చగాడు 2
శ్రీనివాస	మేమ్ ఫేమస్
సుందర్	చక్రవ్యూహం

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	38	బచ్చలికూర	2
వంకాయ	30		10
బెండకాయ	34	పాలకూర	3
పచ్చిమిర్చి	50		10
కాకర	50	చుక్కకూర	2
సోర	30		10
బీర	46	తోటకూర	2
దొండ	28		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	70		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	18		20
క్యాలీఫ్లవర్	24	కొత్తిమీర	1
ఆలుగడ్డ	20		15
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	46		15
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

సంబురాలకు ఆకాశమే హద్దు..

లకారంపై 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు

- ఏర్పాట్లు చేస్తున్న కేఎంసీ అధికారులు
- ప్రత్యేక ఆకర్షణగా స్టాళ్లు, ఎగ్జిబిషన్


లకారం ముఖద్వారం వద్ద ఏర్పాటుచేసిన వేదిక



స్టాళ్ల కోసం ఏర్పాట్లు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు లకారం ట్యాంక్‌బండ్‌పై అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. నగర ప్రజలకు పర్యాటక ప్రాంతంగా ఉన్న లకారం ట్యాంక్‌బండ్‌పై 21 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించాలని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ వీపీ.గౌతమ్‌లు నిర్ణయించారు. ఇప్పటికే లకారం ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిర్వహించాలని సీఎం కేసీఆర్ సూచనలు చేసినట్లు మంత్రి పువ్వాడ అధికారులకు చెప్పారు. 21 రోజుల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఈ సంబురాలు కొనసాగనున్నాయి. సాయంత్రం వేళ ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు ఈ సంబురాలను వీక్షించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లల్లో సాధించిన ప్రగతి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇతర అంశాలను ప్రజలకు తెలియజెప్పేలా ట్యాంక్‌బండ్‌పై ఏర్పాట్లు చేస్తున్నారు.

ముమ్మరంగా ఏర్పాట్లు..

ఉత్సవాలను ప్రత్యేక ఆకర్షణగా ఉండేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మంలో ఉత్సవాల నిర్వహణకు లకారం ట్యాంక్‌బండ్‌ను అధికారులు వేదికగా మలిచారు. ప్రతీ రోజు ట్యాంక్‌బండ్‌పై ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చే ప్రజలకు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు. శుక్రవారం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలు నిర్వహించేందుకు వీలుగా అన్ని వసతులు కల్పిస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం కోసం..

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత స్వరాష్ట్ర పాలనలో తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతి, ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేలా ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. 21 ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేసి, ఆయా శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో చేసిన అభివృద్ధి, జిల్లా ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలు తెలిపేలా నివేదికలు, ఫొటోలను 21 రోజుల పాటు స్టాల్స్‌లో ప్రదర్శించనున్నారు. ఇక ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేకంగా పెద్ద ఎల్‌ఈడీ టీవీని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాలన్నింటిని ప్రదర్శించనున్నారు.

ప్రత్యేక ఆకర్షణగా ఎగ్జిబిషన్..

ప్రజలను ఆకర్షించేందుకు ట్యాంక్‌బండ్ వద్ద ఖాళీ స్థలంలో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసి చిన్నారులు, పెద్దలు ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాలను తిలకించడంతో పాటు సరదాగా గడిపేలా అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. దీంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక వేదికను ట్యాంక్‌బండ్ ప్రధాన గేటు వద్ద ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవాల తొలి రోజు 2వ తేదీ సాయంత్రం పర్యాటక శాఖ- విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులచే ప్రత్యేక నృత్య ప్రదర్శనలను ఇప్పించనున్నారు. వీటితో పాటు మరి కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిసింది. ఇక మెప్మా ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో వేడుకలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే మెప్మా సిబ్బందికి మహిళలు వేడుకల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని అధికారులు సూచనలు చేశారు. లకారం ట్యాంక్‌బండ్‌పై ఉన్న ఫుడ్ కోర్ట్స్‌కు అదనంగా మరి కొన్ని ఫుడ్ కోర్ట్స్‌ను ఏర్పాటు చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రజలను భాగస్వామ్యం చేసేలా..



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలను భాగస్వామ్యం చేసేలా లకారం ట్యాంక్ బండ్‌పై ఏర్పాట్లు చేస్తున్నాం. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచనలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదర్శన కోసం స్టాల్స్‌ను ఏర్పాటు చేశాం. 2వ తేదీ ఉదయం నుండి ప్రభుత్వ శాఖలకు కేటాయించిన స్టాల్స్‌లో ఆయా శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన ఫొటోలను ప్రదర్శిస్తారు. 21 రోజుల పాటు ప్రజలంతా వేడుకల్లో పాల్గొనేందుకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నాం.

– ఆదర్శ్ సురభి, కమిషనర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్

ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న శ్రీరామ్

నేలకొండపల్లి: దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉత్సవ ఏర్పాట్లు ను గురువారం పరిశీలించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉత్సవాలను శుక్రవారం నుంచి ఘనంగా నిర్వహించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖల వారీగా ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని విజయవంతంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.జమలారెడ్డి, మండల పంచాయతీ అధికారి సిహెచ్.శివ, వ్యవసాయాధికారి కె.అరుణ, ఏఈఓ దుర్గాభవాని, సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

ఖమ్మంమయూరిసెంటర్: పోరాడి సాధించుకున్న రాష్ట్రంను తొమ్మిదేళ్లలోనే దేశంలో నంబర్‌వన్ స్థానంలో నిలిపిన సీఎం కేసీఆర్‌తోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా చంద్రావతి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అంధకారంగా మారుతుందని అన్నవారి నోళ్లు మూయించి, 24 గంటలు, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు.

వేడుకలకు విద్యుత్ వెలుగులతో ముస్తాబు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని పలు కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలను అలంకరించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ విద్యుత్ వెలుగుల్లో కాంతులీనుతున్నాయి. ఐడీవోసీ, జిల్లా పరిషత్ కార్యాలయం, కార్పొరేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ వెలుగులతో కొత్త శోభ వచ్చింది. కూడళ్లలో విద్యుద్దీపాలను అమర్చారు.

– సాక్షి నెట్‌వర్క్


విద్యుత్ వెలుగుల్లో పోలీస్ కమిషనరేట్..


కలెక్టరేట్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్, సీపీ వారియర్


మార్కెట్ కార్యాలయ భవనం..


కాంతిలీనుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల..


జెడ్పీ కార్యాలయం..


కార్పొరేషన్ కార్యాలయం..


ఐటీ హబ్ చౌరస్తాకు విద్యుద్దీపాల అలంకరణ


స్తంభాద్రి దేవాలయం

ఆ ఎంపీని బర్తరఫ్ చేయాలి


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడి, వారిని మానసికంగా వేధించిన బీజేపీ ఎంపీ, రెజ్లర్ల అసోసియేషన్ చైర్మన్ బ్రిడ్జ్ భూషణ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐపీకేఎస్, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా కార్యదర్శులు ఆవుల వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబులు మాట్లాడుతూ... బేటీ బచావో-బేటీ పడావో అనే నినాదం ఇస్తూ.. మరోవైపు వారి పార్టీ ప్రజాప్రతినిధులను మహిళలపైకి ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. రెజ్లర్లపై ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని ఆందోళనలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. బాధిత మహిళలకు న్యాయం చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు మరీదు నాగేశ్వరరావు, మాదినేని రమేష్, విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు, జి.రామయ్య, అశోక్‌కుమార్, సిహెచ్.శిరోమణి, బి.ఝాన్సీ, బందెల వెంకయ్య, మెరుగు సత్యనారాయణ, ఆజాద్, లక్ష్మణ్, మారుతి మల్లయ్య, ధరావతు లక్ష్మణ్, ధరావత్ చందు తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల కోసమే పార్టీ

ఖమ్మం మామిళ్లగూడెం: బలహీనవర్గాల కోసం రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవరావు అన్నారు. గురువారం ఇల్లెందు క్రాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తమపార్టీ పేరు చెప్పుకుని ఒకరు తెలంగాణలో అన్ని చోట్లనుండి పోటీ చేస్తామని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాంటి వారికి తమ పార్టీకి సంబంధంలేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాజాచారి, బండి రవి, సురేష్, సందీప్, రోహిత్, షేక్ జాని, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌తో చేపల వేట ఆపండి

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురం చెరువులో విద్యుత్‌తో చేపల వేట సాగిస్తున్నారని వెంటనే ఆపాలని మత్స్య సహకార సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడారు... చెరువులో కొంత మంది కరెంట్‌తో అక్రమంగా చేపలు పడుతున్నారని, మత్స్యకారులకు తీరని నష్టం చేస్తూ, అక్రమంగా విద్యుత్ చౌర్యంకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు వీరయ్య, కార్యదర్శి ఉపేందర్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంటాలు వేసినా తప్పని పడిగాపులు


బస్తాల వద్ద రైతులు

నేలకొండపల్లి: కాంటాలు వేసుకుని 25 రోజులు దాటినా ఎగుమతులు లేక బస్తాల వద్దనే రైతులు పడిగాపులు కాస్తున్నారు. తీరా మిల్లర్లు వద్దంటున్నారని ఎక్కడైనా విక్రయించుకోండి మార్కెట్ అధికారులు చెప్పటంతో రైతులు గురువారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్‌లో బస్తాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. దాదాపు 2,500 బస్తాలు 25 రోజుల క్రితం కాంటాలు వేసుకుని ఇప్పుడు మా వల్ల కాదని చెప్పడం సరికాదన్నారు. రేపటి లోగా ధాన్యం ను మిల్లర్ల కు మార్కెట్ అధికారులు తరలించకపోతే ధాన్యంను తగలబెడతామని రైతులు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో రైతు ప్రతినిధులు మన్నె కృష్ణారావు, శ్రీను, ఉపేందర్, గురవయ్య, అయోధ్య, జానయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై మార్కెట్ కమిటీ ఇన్‌చార్జ్ కార్యదర్శి భాస్కర్‌ను వివరణ కోరగా తొలుత కేటాయించిన మిల్లర్లు నిరాకరించారని, ఇక్కడ బస్తాలను వేర్వేరు మిల్లర్లు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ట్రాక్టర్లతో అయినా తరలించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సుగుణారావుకు సన్మానం


సుగుణరావును సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఖమ్మం లీగల్: బీఆర్‌ఎస్ ఖమ్మం నియోజకవర్గ అధికార ప్రతినిధిగా న్యాయవాది మేకల సుగుణారావును నియమించడంతో గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిచ్చాలా తిరుమలరావు, కర్లపూడి శ్రీనివాసరావు, మామిడి హనుమంతరావు, ఇర్షాద్, రాము, గాజుల అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో ఆదరించండి



మాట్లాడుతున్న సుధాకర్

ఖమ్మం మామిళ్లగూడెం: దశాబ్ది ఉత్సవాల్లో తమని ఆదరించాలని 1969 తొలి తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సుధాకర్ కోరారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం అనేక ఉద్యమాలు చేసి సర్వంకోల్పోయారని, తమకు డబుల్‌బెడ్ రూంతో పాటు పింఛన్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటనారాయణ, హనుమంతరావు, మనోహర్, మోహన్‌రావు, కృష్ణమూర్తి, ప్రకాశ్‌రావ్, నరసయ్య, లింగయ్య పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాటం

ఖమ్మం మామిళ్లగూడెం: బహుజన కార్మిక హక్కుల కోసం పోరాటం చేయనున్నట్లు బహుజన కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మట్టిగురుమూర్తి అన్నారు. గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడిగా నాగేశ్వరరావు, కార్యదర్శిగా రవి, ప్రచార కార్యదర్శిగా మాధవరావు తదితరులను ప్రకటించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా..


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: పాలేరు నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో నిర్మించిన బంగారు మైసమ్మ తల్లి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయాల నిర్మాణాలకు ఎమ్మెల్యే రూ.4 లక్షల విరాళం అందించినందుకు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాజుపేటలో నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రారంభం, విగ్రహాల ప్రతిష్ఠలో ఎమ్మెల్యే దంపతులు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ కులమతాలకు అతీతంగా ఆలయాల నిర్మాణానికి తనవంతు సహాయం అందించానని, భవిష్యత్‌లోనూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఊడుగుజ్యోతి, కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు పనిభద్రత కల్పించాలి


మాట్లాడుతున్న రామయ్య

ఖమ్మంమయూరిసెంటర్: భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో వాగ్దానం చేసిన మోటార్ సైకిల్‌ను వెంటనే ఇవ్వాలని, ఉపాధి భద్రతతో కూడిన చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ ఇతర కార్మికుల సంఘం (ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ సమావేశం పేరబోయిన వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే పెరిగిన ధరల వల్ల కార్మికులకు వచ్చే వేతనాలు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు కంకణాల శ్రీనివాస్, గోసు పుల్లయ్య, గొడుగు విజయ్, శీలం లెనిన్, జిల్లా నాయకులు రవీందర్, రమేష్, కోటేశ్వరరావు, కందుల వెంకటేశ్వర్లు, మేక వెంకయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ఠ మహోత్సవం


ఉత్సవాల్లో ఊరేగింపు..

రఘునాథపాలెం: మండల పరిధి పాపటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి గోపయ్య, అంకమ్మతల్లి పోతురాజుల ఆలయాల్లో విగ్రహాల పునఃప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. విగ్రహాల ప్రతిష్ఠాపనలో భాగంగా మూడు రోజులుగా గ్రామంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. భక్తులు వేలాదిగా హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. మాజీ ఆత్మ చైర్మన్, ఆలయ వ్యవస్థాపకుడు లక్ష్మన్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ నిర్వహించారు.

కూసుమంచి: మండలంలోని లాల్‌సింగ్‌తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభ, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ బాధ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మట్టి గురవయ్య, నాయకులు రాంరెడ్డి, వాసూ, రమేష్‌రెడ్డి, సత్యం, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.